ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

వివాహాలకు
నిత్యవాడుకలకు
అందమైన సూటింగులకు
విచ్చేయండి:
ఎస్. హెచ్. దరూల్స్
తిలక్ రోడ్ (దయాల్స్ ఎదుట) హైదరాబాద్
(Khan & Sons)

మీనాక్షి పంపులు, మోటార్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఆమోదించబడినది
Sales Branch: MEENAKSHI INDUSTRIES,
Secunderabad. Phone No. 72996.
5-1-526/2, Hill Street, Ranigunj,
(ARTEX)

112630

సంపుటి 12 : సంచిక 178 * సికిందరాబాద్ 1—4—1972 శనివారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

మైసూరుకు నచ్చచెప్పమని కేంద్రాన్ని కోరడానికై ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

ఇద్దరు పోలీసు సూపరింటెండెంట్ల సస్పెన్షన్లు రద్దు

హైదరాబాద్, మార్చి 31 (యు ఎన్ ఐ)

విచారణలో ఉన్న కేసులు పరిష్కారమయ్యే వరకు సెలవు మీద వెళ్లే వరకు ఇద్దరు పోలీసు సూపరింటెండెంటు జి హనుమంత నాయుడు, ఎస్ కె విశ్వనాథ్‌లపై గల సస్పెన్షన్ ఉత్తర్వులను రాష్ట్రప్రభుత్వం రద్దు చేసింది

ఏ బదరి 17 న జారీయైన సస్పెన్షన్ ఉత్తర్వులపై పోలీసు అధికారుల హైకోర్టులో వేసినరిట్ పిటిషన్ సందర్భంగా ప్రభుత్వం సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేస్తూ మెమోలు జారీ చేసింది

మాజీ ఐజి పి; ఎ కె కె నంబియార్‌పై గల నేరాలలో తమను ఇరికించడంలో సి. బి. ఐ. కి రాష్ట్ర ప్రభుత్వానికి దురుద్దేశాలున్నాయన్న పిటిషనర్ల ఆరోపణను హైకోర్టు డివిజన్ బెంచి పరిగణన లోనికి తీసుకోలేదు ఈ లోగా ప్రభుత్వం ఈ అధికారులను ఎప్పుడైనా డ్యూటీలోకి తీసుకోవచ్చునని కూడా హైకోర్టు అభిప్రాయపడినది

ఒరిస్సానుండి రాజ్యసభకు ఎన్నికలు

భువనేశ్వర్ మార్చి 31 (యు ఎన్ ఐ)

ఒరిస్సానుండి రాజ్యసభకు ద్వైవార్షిక ఎన్నికలలో కాంగ్రెస్‌కు రెండు స్థానాలు, ఉత్కళ కాంగ్రెస్, స్వతంత్ర పార్టీలకు ఒక్కొక్క స్థానం లభించాయి

పరీక్షలు వాయిదా

హైదరాబాద్, మార్చి 31 (పిటిఐ)

ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఆవిష్కృతమగవలసిన ఉన్న బి. ఎ., బి కామ్ పరీక్షలు వాయిదా పడినట్టు ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నిర్వహణాధికారి ప్రకటించారు.

నాగార్జున సాగర్ పంటకాలువ పంపు సెట్లు తరలింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

కృష్ణా డెల్టాలో నీరులేక దెబ్బతింటున్న రెండవ పంటను కాపాడేందుకై తుంగభద్ర రిజర్వాయర్‌నుండి అదనంగా నీటిని సరఫరా చేయవలసిందిగా మైసూరు ప్రభుత్వానికి నచ్చచెప్పవలసిందని కేంద్రాన్ని కోరే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు నేడు ఇక్కడినుండి ఢిల్లీకి వెళ్ళారు.

కృష్ణా డెల్టాలో రెండవ పంటకు ఏర్పడిన నీటి కొరతను గురించి ఆయన కేంద్రానికి వివరిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభ్యర్థనను మైసూరు ప్రభుత్వం నిరాకరించినట్లు నిన్న రాత్రి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందినది

మైసూరు ప్రభుత్వ నిర్ణయం వల్ల రాష్ట్రంలో పరిపంట దెబ్బతింటుంది

మైసూరు ప్రభుత్వ నిర్ణయం గురించి తెలియగానే ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావు, ఇరిగేషన్ మంత్రి శ్రీ నరసారెడ్డి నిన్న రాత్రి ఉన్నతాధికారులతో చర్చించి వెంటనే కొన్ని నిర్ణయాలు గైకొన్నారు

ఈ నిర్ణయాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి నేడు ఢిల్లీకి వెళ్ళారు.

నాగార్జునసాగర్ వద్ద రిజర్వాయరునుండి ఎడమకాలవలోనికి నీరు తోడేనిమిత్తం శ్రీశైలంనుండి పంపుసెట్లను తరలించవలసిందిగా ఇరిగేషన్ మంత్రి ఆదేశం జారీచేశారు రిజర్వాయర్‌లో నీటిమట్టం మామూలుకన్నా పడిపోయింది. రోజురోజుకుతగ్గిపోతున్నది.

పసిబిడ్డను భక్షించిన పందికొక్కులు

ఖుజ్, మార్చి 31 (యు ఎన్.ఐ.)

పందికొక్కులు రెండు సంవత్సరాల పసిబాలుని భక్షించాయి

ఇక్కడకు 150 కిలోమీటర్ల దూరంలోని నెత్రా గ్రామంలో గత ఆదివారం నాడు హరిజన యువతి రాందేళ్ళ పసిబిడ్డను నేలమీద తన పక్కన పడుకోబెట్టుకొని గాఢ నిద్రలో మునిగిఉండగా పందికొక్కుల గుంపు వచ్చి ఆ శిశువును వీక్కు తిన్నాయని యిక్కడ జిల్లా కేంద్ర కార్యాలయానికి నిన్న వార్త అందినది.

తల్లికి అర్ధరాత్రి తర్వాత మెలకువ వచ్చినది చేతనారహితంగా ఉన్న పసికిడ్డ శరీరాన్ని పందికొక్కులు భక్షించడం ఆమె చూచినది. అప్పటికే పసిబాలుడు చనిపోయి ఉన్నాడు.

కచ్ జిల్లాలో గత సంవత్సరం ఎలుకలు, పందికొక్కుల బెడద చాలా అధికమైనది లక్షల రూపాయలు విలువచేసే ధాన్యాన్ని పైరు రూపంలో ఉన్నప్పుడే తినివేశాయి.

ఉత్తర ట్రాన్స్‌వాల్ రైలు ప్రమాదంలో 32 మంది మృతి

జోహాన్స్‌బర్గ్ మార్చి 31 (రాయిటర్)

ఉత్తర ట్రాన్స్‌వాల్‌లో జరిగిన రైలు ప్రమాదంలో కనీసం 32మంది మరణించి ఉంటారని 136 మంది గాయపడి ఉంటారని ఇక్కడికి సమాచారం అందినది

విధ్వంసక చర్యలవల్లనే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని భావించుతున్నారు.

జనసంఘ సభ్యత్వానికి భానూప్రకాశ్ సింగ్ రాజీనామా

ఇండోర్ మార్చి 31 (పిటిఐ)

రాజకీయాల రద్దుసమస్యపై కాంగ్రెస్ నుండి రాజీనామా చేసి జనసంఘంలో చేరిన కేంద్ర మాజీ ఉపమంత్రి శ్రీ భాను ప్రకాశ్ సింగ్ జనసంఘ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు నేడు ప్రకటించారు.

సినీ నటి మీనాకుమారి మృతి

బొంబాయి, మార్చి 31 (యు ఎన్.ఐ.)

ప్రఖ్యాత సినీనటి మీనాకుమారి నేటి మధ్యాహ్నం ఇక్కడి మరణించారు ఆమె వయసు 40 సంవత్సరాలు

లివర్‌కు సంబంధించిన వ్యాధితో కొంత కాలంగా ఆమె అస్వస్థులుగా ఉన్నారు. గత మంగళవారంనాడు ఆమె చికిత్సకై పైవేటు ఆసుపత్రిలో చేరారు

1.00కు పైగా అందులో బాలనటకు జైతయాత్ర సాగించిన చలనచిత్రాలలో నటించిన మీనాకుమారి విషాదకర పాత్రల నటనలో అద్వితీయులనిపించుకొన్నారు

నాలుగేళ్ళప్రాయంలో "లెదర్ ఫేస్" అనే చిత్రంలో ఆమె చలనచిత్ర రజతోత్సవ చిత్రమైన ఆమె చిట్టచివరిచిత్రం "పాకీజా" అందులో ఆమె అశోక్‌కుమార్, రాజ్‌కుమార్‌లకు నాయికగా ద్విపాత్రాభినయం చేసారు ఈ చిత్రానికి ఆమె భర్త కమల్ అమ్రోహి దర్శక, నిర్మాత

నేడు చలనచిత్ర రంగంలోని సువర్ణసిద్ధి హీరోలందరితో నాయికగా అమెనటించారు. బందినిచోక్, దాయిరా, దేజ్ బాబ్రా, సాహెబ్ బీబీ ఔర్ గులామ్ అమెనటించిన ప్రఖ్యాత చిత్రాలలో కొన్ని చిత్రాలలో ఆమె నటన మరపురానిది ఆ చిత్రం బొంబాయిలో 100వారాలు హైదరాబాద్‌లో 50వారాలు నడిచినట్టు అవిచ్ఛిన్నంగా ప్రదర్శించబడినది.

1932 ఆగస్టు 1న లేదీన జన్మించిన మీనాకుమారి అసలు పేరు మహాజబీన్ ఆమె తలి ఇక్బాల్ బేగమ్ సుప్రసిద్ధ నర్తకి చలనచిత్ర నట

'మానవతాదృష్టితో' నీటిసరఫరాకై మళ్లీ మైసూర్‌కు నరసారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 31

తుంగభద్ర రిజర్వాయర్ నుండి కృష్ణా డెల్టాకు "అదనపు నీటిని సరఫరా చేసే విషయాన్ని "మానవతా దృక్పథం"తో తిరిగి పరిశీలించవలసినదని మైసూర్ ప్రభుత్వానికి రాష్ట్ర భారీ ఇరిగేషన్ శాఖ మంత్రి పి నరసారెడ్డి నేడు విజ్ఞప్తిచేశారు

తుంగభద్ర రిజర్వాయర్ నుండి 15 రోజులపాటు 2500 క్యూసెక్కుల నీటిని అదనంగా సరఫరాచేయవలసినదనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను మైసూర్ ప్రభుత్వం నిరాకరించడంపట్ల ప్రజల నుండి ఆందోళన ప్రకటించిన సందర్భంలో నేడు విధాన సభలో ఒక ప్రకటనచేస్తూ మంత్రి పైవిధంగా హృదయ పూర్వకమైన విజ్ఞప్తి చేశారు

మైసూర్ ప్రభుత్వ నిర్ణయం గత రాత్రి పొద్దుపోయిన తరువాత తెలిసినదనీ, వెంటనే పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యదర్శి, చీఫ్ ఇంజనీరుతో తాను ముఖ్యమంత్రితో చర్చించామని ఆయన చెప్పారు

"మనకు నీటిసరఫరా చేయా"లని తుంగభద్ర బోర్డు అధ్యక్షుడు కూడా అభిప్రాయపడ్డారనీ కాబట్టి కేంద్ర ప్రభుత్వ పలుకుబడితో కొంతమేర సాధించే అవకాశం ఉన్నదని శ్రీ నరసారెడ్డి ఆశాభావం ప్రకటించారు.

"మన అభ్యర్థనను వారు (మైసూర్ ప్రభుత్వం) పూర్తిగా నిరాకరించడం చాలా దురదృష్టకరం"మని ఆయన అన్నారు

మనం కోరినదానికంటే కనిసం కొంత తక్కువైనా సరఫరా చేయడానికి అంగీకరించ ఉండకపోలేదని ఆయన అన్నారు.

మైసూర్ ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించి ఆహార సమస్య కాలియ సమస్య అయినదృష్ట్యా ఈ విషయంలో మన అభ్యర్థనను పరిశీలించి. "పొరుగువారికి లోద్దడమ"నే సూక్తిని పురస్కరించుకొని మైసూర్ ప్రభుత్వం మనకు లోద్దడగల దని ఆయన ఆశాభావం ప్రకటించారు

రిజర్వాయర్‌నుండి ఎడమకాలువలోకి నీరు సరఫరా అయ్యేటు చూసే నిమిత్తం శ్రీశైలం పాతకుడి నాగార్జునసాగర్‌కు వెంటనే పంపుసెట్లను పంపవలసినదిగా ఉత్తర్వులు చేసినట్టు కూడా ఆయన చెప్పారు ఆ పంపుసెట్లు విద్యుచ్ఛక్తితో పనిచేసాయి నాగార్జునసాగర్ వద్ద నీటిమట్టం వనుతము 500 అడుగులకు తగినది మామూలు స్థాయిలో పోల్చితే ఇది చాలా తక్కువ ప్రతిరోజూ మూడు అడుగుల చొప్పున నీటిమట్టం తగ్గుతున్నదని ఆయన చెప్పారు.

వేసవిసగపుడు పెద్దగా దెబ్బతిన్నప్పటికి, పరిపైరు మాత్రం ఇప్పుడికే కొంత దెబ్బతిన్నదనీ. ఇప్పుడున్న పరిస్థితినిబట్టి కనిసం పదిహేను రోజుల వరకైనా తుంగభద్ర రిజర్వాయర్‌నుండి అదనంగా నీరు

(మిగతా 2వ పేజీలో)

ఢిల్లీలో కలుషితమైన సారాయి త్రాగిన 8 మంది ప్రమాదస్థితి

న్యూఢిల్లీ, మార్చి 31 (యు ఎన్ ఐ)

గత 24 గంటలలో ఆస్పత్రిలో కలుషితమైన సారాయి త్రాగిన 8 మంది పాయిజనింగ్‌తో ఆస్పత్రిలో చేరినట్టు అధికారులు తెలిపారు.

ఇవాళ రాత్రి 11 మందిని ఇర్విన్ ఆస్పత్రిలోను అయిదుగురు వివేకానంద ఆస్పత్రిలోను చేర్చారు

మూడు మాసాల క్రితం జనవరిలోనూ ఢిల్లీలో కలుషితమైన సారాయి త్రాగి సుమారు 100 మంది మరణించారు.

ఇజ్రాయిల్‌తో యుద్ధం తప్పదని సాదత్ ప్రకటన

అమెరికన్లు దగాకోరులని నిశిత విమర్శ

కైరో మార్చి 31 (పిటిఐ)

అమెరికన్ వచ్చి దగాకోరులని ఈజిప్ట్ అధ్యక్షుడు అన్వర్ సాదత్ విమర్శించారు ఇజ్రాయిల్‌పై యుద్ధం నిరువయోగకరమని హుస్సేన్ రాజుతో అరబ్ లాంతా భావించేటట్టుగా చేయడానికై వాళ్ళమ్ అరాయా సంక్షోభాన్ని తీవ్రం చేయడానికి అమెరికన్లు యత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు

ఇజ్రాయిల్‌తో యుద్ధం చేయాలన్న ఈజిప్ట్ నిర్ణయం తిరుగులేనిదనీ. ఇక నిర్ణయించవలసిందల్లా యుద్ధానికి ముహూర్తమేనని ఆయన అన్నారు అమెరికా ఏకపక్షంగా వ్యవహరించడానికి యత్నిస్తున్నదని ఆయన అన్నారు

హుస్సేన్ రాజు ప్రకటించిన వైఖరి, పాలస్తీనా విమోచనోద్యమాన్ని నిర్మూలించడానికి అమెరికా సూచించిన వైఖరి అని ఆయన అన్నారు

ఆంధ్రబ్యాంక్ సిబ్బంది సమ్మె పరిష్కారానికి అసెంబ్లీ సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 31 (పిటిఐ)

సమ్మెచేస్తున్న ఆంధ్రబ్యాంకు సిబ్బందికి నేడు పదిమంది కాంగ్రెస్ శాసనసభ్యులు తమ సానుభూతి సహకారాన్ని ప్రకటించారు.

వారి న్యాయమైన కోర్కెల సాధనకు తోడ్పడగలమని హామీ ఇచ్చారు.

ఆంధ్రబ్యాంకు సిబ్బంది సమ్మెవల్ల ప్రజలలో అన్ని వర్గాలు ముఖ్యంగా వాణిజ్యవ్యాపారులపై ప్రభావం పడినదని బ్యాంకు యాజమాన్యం త్వరగా ఈ వివాదాన్ని పరిష్కరించడానికి పూనుకోవాలని ఈ శాసన సభ్యులు కోరారు

ఇటలీ అధ్యక్షుడిగా లియోనార్డి ఎన్నిక

రోమ్ మార్చి 31 (యు ఎన్ ఐ)

ఇటలీ అధ్యక్షుడిగా క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీ అభ్యర్థి జియోవాన్ని లియోనార్డి ఎన్నికయ్యారు

ఆయన ఎన్నికకు ఇటలీ పార్లమెంటు సభ్యులు, ప్రాంతీయ ప్రతినిధులు ఓటు చేసారు

ఆయన ఎన్నికకు 505 ఓట్లు అవసరం కాగా 511 ఓట్లు వచ్చాయి

బంగ్లాదేశ్‌కు యూనిసెఫ్ సహాయం

న్యూఢిల్లీ, మార్చి 31

బంగ్లాదేశ్‌కు ఈ సంవత్సరం 14 కోటి 60 లక్షల రూపాయల మేరకు సహాయ కార్యక్రమాన్ని అంతర్జాతీయ శిశు సంక్షేమ నిధి (యూనిసెఫ్) రూపొందించినదని ఒక ప్రకటనలో పేర్కొంటున్నది.

త్రిపుర మంత్రిమండల విస్తరణ

అగర్తల మార్చి 31 (యు.ఎన్ ఐ)

త్రిపుర మంత్రివర్గంలో నేడు మరి ముగురు కేబినెట్ మంత్రులు, ముగురు సహాయ మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు దీనితో మంత్రివర్గం సంఖ్య 8కి పెరిగింది

ఇరాక్ ఆయుధ సేకరణ శాంతికి తోడ్పడబోదు

కాబూల్‌కు చేయలుదేరి వెడుతూ విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 31 (పిటిఐ)

కొన్ని దేశాలనుండి పొందిన అయుధాలతో పాకిస్తాన్ రెండు డివిజన్ సేనను సమీకరిస్తున్నదన్న వార్తలనినిజమైతే, భారత, పాకిస్తాన్‌ల మధ్య సత్సంబంధాల పునరుద్ధరణకు అవి దోహదకారి కాబోదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడిక్కడ అన్నారు

భారతదేశంతో వైరభావాన్ని కొనసాగించడం పాకిస్తాన్‌కు కాని ఉపఖండ ప్రయోజనాలకుకాని అనుగుణం కాదని ఆయన అన్నారు

కాబూల్‌మీదుగా మాస్కోకు బయలుదేరే ముందు విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, పాకిస్తాన్‌కు విదేశాల నుండి ఆయుధాలుఅందుతున్నాయన్నవార్తల దృష్ట్యా మనం అప్రమత్తంగా ఉండవలసిన ఆవశ్యకత ఇనుమడించినదని ఆయన అన్నారు

లిబియా ద్వారా అందిన అమెరికన్ జెట్ విమానాలకు తోడు చైనా నుండి టాంకులు క్షిపణులు అందిన వన వార్తలని శాంతి శాంతులు తెల్పుకోవడానికి భారత ప్రభుత్వం యత్నిస్తున్నది

ఇరుగుపొరుగు సత్సంబంధాల పునరుద్ధరణకు విలుగా పరస్పర సహకారంతో కృషి చేయడం ఉభయ దేశాలకు శ్రేయస్కరమని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు

కాబూల్‌లో తానుపాక్ ప్రభుత్వదూతలను కలుసుకొనే అవకాశం గురించి ప్రతికల ఊహాగానాల ఖండిస్తూ అవి ఏ మాత్రం నిజం కాదని ఆయన అన్నారు.

భుట్టో శాంతి కాంక్ష నిజమైతే బేషరతుగా చర్చలకు సిద్ధం

ప్రధాని ఇందిర స్పష్టీకరణ

కొలంబో, మార్చి 31 (పి. టి. ఐ)

భారత దేశంతో శాంతిని భుట్టో నిజంగా కాంక్షిస్తుంటే, ఆయన లక్ష్యపుడి సంశయాతీతమని నిర్ధారణ అయితే బేషరతుగా ఆయనతో చర్చలకు తాను సిద్ధమేనని ప్రధాని ఇందిరా గాంధీ అన్నారు

సిలోన్ ప్రెస్ క్లబ్ వద్ద సంపాదకులకిచ్చిన ఇంటర్వ్యూలో భుట్టో చిత్తశుద్ధి రుజువయ్యేవరకు పాకిస్తాన్‌తో భవిష్యత్తు సంబంధాల విషయంలో భారత దేశం తరఫున తాను ఏ నిర్ణయం ప్రకటించబోమని ప్రధాని అన్నారు

"పాకిస్తాన్‌తో సంబంధాలనునిర్ణయించుకొనే విషయంలో భావోద్వేగానికి తావు లేదు మాతో సత్సంబంధాలను గురించి ఒకవైపున మాటాడుతూనే మరోవైపున భారత దేశంపై విద్వేషాన్ని కలిగించే ప్రచారాన్ని వారు మానుకోలేదని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

బురుండి మాజీ రాజు అరెస్టు

బుజుమ్‌బురా, మార్చి 31 (రాయిటర్)

శ్వేతజాతి కిరాయి సైనికుల మద్దతుతో దేశాన్ని ఆక్రమించుకోవడానికి యత్నించగా బురుండి మాజీ రాజును ప్రభుత్వం అరెస్టు చేసినది

137 మంది సైనికవీరులకు అవార్డులు

న్యూఢిల్లీ, మార్చి 31 (పిటిఐ)

ఇటీవలి యుద్ధంలో వీరోచితంగా పోరాడిన 137 మంది సైనికాధికారులకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు అవార్డులు ప్రదానం చేసారు.

అయిదు పాకిస్తానీ టాంకులను ధ్వంసం చేసిన లాన్స్‌నాయక్ యుద్ధంలో సాహసాన్ని ప్రదర్శించి వీర స్వరమలంకరించిన సైనికాధికారుల నతిమణులుదర్బార్ హాల్‌లో అవార్డులు స్వీకరిస్తుండగా హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

వీరమరణానంతరం అవార్డులు పొందిన 17 మందిలో శత్రు జలాంతరామి దాడికి గురై మునిగిపోతున్న నౌకను వదలకుండా చివరిదాకా నౌకాదళాన్ని నడిపించిన ఆర్జిగి కెప్టెన్ పేరు కూడా ఉంది.

యుద్ధంలో నేలకొరిగిన ఒక మేజర్‌కు లభించిన మహావీరచక్ర అవార్డు ఆయన కుమారుడు స్వీకరించారు

22 మందికి మహావీరచక్ర, 132 మందికి విశిష్టసేవా పతకాలు లభించాయి.

భుట్టో ప్రసంగిస్తున్న సభ నుండి సరసరా యావన్మంది వాకౌట్

సాన్‌ఘర్ (పాకిస్తాన్) మార్చి 31

కొన్నివేలమంది సింధీ రైతులు భుట్టో ముందు మౌనంగా ప్రదర్శన జరిపి భుట్టో మాటాడడం మొదలుపెట్టగానే అంతా వెళ్ళిపోయారు.

జనం వెళ్ళిపోతూండడం చూసి భుట్టో ప్రసంగం ఆపి వేదికదిగి హెలికాప్టర్‌లో కూర్చొని అక్కడినుండి బయల్దేరి వెళ్ళిపోయారు

భుట్టో అధికారం చేపట్టినప్పటినుండి ఇంతటి ఘోరమైన పరాభవం ఇదివరకు జరుగలేదు

భుట్టో తన మాతృభాష సింధీలో ప్రసంగించడం పారంభించి కొద్ది నిముషాలైనా గడువకముందే 15 వేల మంది సెడియం ఖాళీచేసి వెళ్ళిపోసాగారు

పీపుల్స్‌పార్టీ వలంటీర్లు కొన్ని బస్సులలో జనాన్ని తీసుకువచ్చారు కాని భుట్టో ప్రసంగం ప్రారంభించకముందే బస్సులు తిరిగి పోసాగాయి

భూస్వాములకింద సలుగుతున్న రైతాంగం అధిక సంఖ్యలోగల సింధ్‌లో ప్రధాన సమస్యలైన భూసంస్కరణలు భూమి గురించి భుట్టో చెప్పబోయారు

ఇటీవల సైనికులన సింధీలకు, తర్వాత వచ్చి నిర్వహించిన ఇతర ప్రాంతాలవారికిమధ్య తీవ్ర సంఘర్షణలు చెలరేగాయి

బంగాదేశ్ నుండి వచ్చిన బిహారీ ముస్లింలు అనంతరం ఇంకా పెరగడానికి దోహదం చేసారు.

ధాన్యం వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టే అవకాశాలు ప్రస్తుతానికి లేవు

మంత్రి ప్రకటన; ధరలను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

రాష్ట్రంలో ఆహార ధాన్యాల వాణిజ్యాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అవకాశం ప్రస్తుతానికి లేదని పౌర సరఫరాలశాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడు విధానసభలో ప్రకటించారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎమ్ నాగిరెడ్డి ప్రతిపాదించిన ఒక అనధికార తీర్మానంపై చర్చసందర్భంలో శ్రీ సుబ్బారాయుడు పై విధంగా చెప్పారు

ఆహార ధాన్యాలపట్టుకు వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టాలని ఈ తీర్మానంలో కోరారు

ప్రజల సముయంలో ఆహారధాన్యాల వాణిజ్యాన్ని ప్రభుత్వంచేపట్టడం అందనీయంకాదని మంత్రి అన్నారు

నేడు సభలో అనధికార తీర్మానాల పరిశీలన జరిగింది.

రైతులకు గిట్టుబాటు ధర లభించేటట్లు వినియోగదారులకు చౌకగా ఆహార ధాన్యాలను సరఫరాచేయగలిగే "ఉత్పత్తిదారులు-వినియోగదారు సహకార సంఘాలను ఏర్పాటు చేయడం అవసరమని శ్రీ సుబ్బారాయుడు సూచించారు.

రాష్ట్రంలో పౌరసరఫరాలశాఖ 3 వేల చౌకదుకాణాలను అజమాయిషీ చేస్తున్నదనీ, ఈ శాఖకు తగినంతమంది సిబ్బంది అవసరమని మంత్రి అన్నారు.

రైతులనుండే లెవీ సేకరించాలంటే అధిక వ్యయంతోకూడినవ్యవహారంగనుక, మిల్లర్లనుండి 'లెవీ' సేకరించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు.

చౌక దుకాణాలకు ప్రభుత్వం ఇంతవరకు కోటి రూపాయల మేరకు సబ్సిడి ఇచ్చినటు మంత్రి వెల్లడించారు ఆహార కార్పొరేషన్ వారి ధరలు హెచ్చుగా ఉన్నాయని కొందరు సభ్యులుచేసిన సూచనను ప్రస్తావించి, ఆహార కార్పొరేషన్‌వారికి అయ్యే ఖర్చులు ఎక్కువగా ఉంటున్నాయని మంత్రి వ్యాఖ్యానించారు.

మంత్రి ఈ వ్యాఖ్య చేయగానే పలువురు సభ్యులు వ్యంగ్య వర్షం కురిపించారు

ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటుందనీ, పరిస్థితి నిబట్టి అవసరమైతే నిల్వలను స్వాధీనంచేసుకొంటుందనీ కూడా మంత్రి ప్రకటించారు

మంత్రి ఇచ్చిన హామీ పురస్కరించుకుని శ్రీ నాగిరెడ్డి తమ తీర్మానాన్ని ఉప

(మిగతా 2వ పేజీలో)

చిత్తూరులో 6వేల లీటర కిరోసిన్ అధికారుల స్వాధీనం

హైదరాబాద్, మార్చి 31 (పిటిఐ)

విజిలెన్స్ అధికారులు గత సోమవారం నాడు చిత్తూరులోని ఒక ఆయిల్ కంపెనీపై దాడి చేసి 5972 లీటర్ల కిరోసిన్ నూనెను స్వాధీన పరచుకున్నారు

ఇటలీ అధ్యక్షుడిగా లియోనార్డి ఎన్నిక

రోమ్ మార్చి 31 (యు ఎన్ ఐ)

ఇటలీ అధ్యక్షుడిగా గల క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీ సభ్యులు పేర్కొన్న రాజకీయ పరిణామాలు పోయాన్ని ప్రతిబింబించేటట్టుగా దినపత్రికా న్యూఢిల్లీ నేటి నుండి నిరవధికంగా మూతపడింది

పత్రికా సిబ్బందికి జీతాలపాయి పరిస్థితి. పెరుగు మిషిను ధ్వంసం చేయగలమని బెదిరింపుల కారణంగా పత్రికను మూసివేస్తున్నట్లు పత్రికాధిపతులు ప్రకటించారు

భుట్టో పార్టీ కార్యకర్తలు గత బుధవారంనాడు పత్రికాఫీసును రెండుగంటల పాటు తమ ఆక్రమణలోనికి తీసుకున్నారు మేనేజిమెంటును, జర్నలిస్టులను, కార్మికులను తగులబడతామని బెదరించారు.

పత్రికాధిపుముందుపోలీసుపహరా పెట్టారు

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎక్బోటే నేడు ప్రమాణస్వీకారం

హైదరాబాద్ మార్చి 31

జస్టిస్ గోపాల్‌రావ్ ఎక్బోటే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రేపు బుధవారం రాజభవన్‌లో ఐదవ ప్రమాణస్వీకారం చేస్తారు.

పంచాంగం

శనివారం, ఏప్రిల్ 1

స్వస్తి శ్రీ శోభకృన్నామ సంవత్సర చైత్ర శుద్ధ విదియ ఉదయం గం. 6-12 నిల వరకు తదుపరి తదియ స్వాతి రాత్రి గం. 10-32 నిల వరకు, తర్వాత విశాఖ వర్జ్యంలేదు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము

ఉదయము క్షౌరంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ వ్యాపార సంబంధ విషయములకూ, గృహప్రవేశ యందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ, బహిరంగ సభలకూ శుభము

వ్యాపార రంగం:- వెండి బంగారములు యథాతథముగా నుండును నూనెలు కూనెగింజలు, పత్తి, జనవనార,స్టాకులు షేర్లు దర హెచ్చును

ఆంధ్రభూమి

శనివారం, 1 ఏప్రిల్ 1972

మోసగాళ్లున్నారు బహుపరాక్

అధికార ప్రకటనలలో దావరికం అనేక కారణాలవల్ల అవసరమని కేంద్రం భావించినా, సర్దార్ స్వరణ సింగ్ గారు హఠాత్తుగా మాస్కో ప్రయాణ అగత్యాన్ని స్వయంగా వివరించకపోతే బాగుండేది:- ఢిల్లీ నుండి స్వరణసింగ్‌గారు మొదట కాబూల్ చేరుకుని, అక్కడ కొంచెం సేదదేరి అక్కడనుండి సోమవారం బయలుదేరి మాస్కో వెళతారట:- అఫ్ఘనిస్తాన్ ప్రభుత్వంతో జరూరు పనులున్నాయంటున్నారు:- ఉమ్మడి కమిషన్ వార్షిక సమావేశంకోసం కాబూల్ సందర్శిస్తున్నారట:- శుభం:- తదనంతరం భేటీమార్గంలో మాస్కో వయనించడం దేనికి? గమనించవలసిన యింకో విశేషం ఉంది:- విదేశాంగశాఖ సీనియర్ అధికారులెవరూ వెంట లేకుండానే మాస్కోలో దిగుతారట:- రష్యా అధినేతలతో దక్షిణాసియా రాజకీయ పరిణామ పరిస్థితులను చర్చిస్తారట:- సంకేతభాష అర్థం నులభంగా అర్థమవుతున్నది:- భారత-పాకిస్తాన్ లావాదేవీలు ముచ్చటిస్తారు.

యథాప్రకారం రష్యా కలగచేసుకుంది:- దావరికం దేనికి? ఇందులో నున్నితమైన అంశాలేమున్నాయి:- రష్యా పాలకులేగాక, బ్రిటిష్ ప్రభుత్వం కూడా తెరవెనుకనుండి తొంగిచూస్తున్నది:- నిన్న మొన్ననే కదా బ్రిటిష్ విదేశాంగశాఖ మంత్రి డగన్ హ్యూమ్ గారు ఢిల్లీతోనూ రావల్పిండితోనూ మంతనాలు జరిపారు:- రష్యా ఆలోచనలేమిటో, బ్రిటన్ యిస్తున్న సలహాలేమిటో, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు సూచనాత్మకంగా దేశానికి తెలియచేయడం అవసరం:- ముందుగా ఏ కొంచెం ప్రస్తావించినా. రాజీసంభాషణలకు హాని జరుగుతుందని సంకోచించడం సబబుకాదు:- తెలియకూడని రహస్యాలేమున్నాయి:- దేశం మహత్తర త్యాగం చేసింది:- ప్రధాని రాజ్యతంత్ర దక్షత అద్భుతంగా ఫలించింది:- మన దక్షణదళాలు చరిత్రాత్మకమైన ఘనతను, విజయాన్ని సాధించారు:- ఇంతజరిగాక మన ప్రయోజనాలకు అణుమాత్రమూ నష్టం రాకూడదు:- తాష్కెంట్ ఒప్పందాలవంటివి ఎంతమాత్రమూ అంగీకరించరాదు:- పాకిస్తాన్ దాడుల ప్రమాదాలు శాశ్వతంగాపరిహరించే పద్ధతిలో రాజీప్రతిపాదన లుండాలి.

తెర వెనుకనుండి ఏవేవో అదృశ్య శకులు మనదేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్టు దాఖలాలు కనిపిస్తున్నాయి:- భుట్టో మహాశయుడు చాలా కష్టాలో ఉన్నాడనీ, అతడు పదవీ భ్రష్టుడైతే, పాకిస్తాన్‌లో మళ్ళీ మిలిటరీ నియంతలు అధికారంలోకి వస్తారనీ అప్పుడు సంభాషణలనేవి బొత్తిగా అసాధ్యంగా పరిణమించి, మన దేశంపట పాక్ శత్రుత్వం యింకా ముదురుతుందనీ, మన దేశంలోనే కొందరు రాజకీయ వ్యాఖ్యాతలు గడుసుగా ప్రచారం ప్రారంభించారు:- బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీగారిని శాసిస్తూనే, భుట్టో మహాశయుడికి ఒక అవకాశం యిచ్చి చూస్తే నష్టం లేదన్నట్లు "జనాంతికముగా" ప్రకటనలు గుప్పించారు:- బ్రిటిష్ పత్రికలు సైతం రాగ తాళాలు మార్చాయి:- "భుట్టో పూర్తిగా లొంగివచ్చేవరకూ ప్రధాని శ్రీమతి గాంధీ నిరీక్షించగలరు:- ఇండియాకు నష్టంలేదు:- అలాగే బాంగ్లా ప్రధాని షేక్ ముజీబుర్ రహమాన్ సైతం బిగినిపోయి కూర్చోగలరు:- కాని, ఒకొక్క రోజు గడుస్తున్నకొలదీ భుట్టోఅధికారం, పలుకుబడీ క్షీణిస్తున్నాయి:- భుట్టో గనుక కుర్చీలోంచి కిందకు పడిపోతే, పాకిస్తాన్‌లో యుద్ధోన్మాదులు మళ్ళీ అధికారంలోకి వస్తారు:- సమస్యా పరిష్కారం జాతుథా పడుతుంది."- అంటూ వ్యాసాలు ప్రచురిస్తున్నాయి.

భుట్టో అధికారం ఉన్నా ఊడినా మనకు సంబంధంలేదు:- అతడు పాక్ మిలిటరీ సేనానుల చేతుల్లో కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నాడో, వాళ్ళను ఖాతరుచెయ్యకుండా స్వతంత్రంగా అధికారం చెలాయిస్తున్నాడో, యిప్పటికి తెలియడం లేదు:- దృశ్యం అయోమయంగా ఉంది:- రెండింటిలో ఏది నిజమైనా, మన ప్రభుత్వం యింకొంతకాలం నిరీక్షించడం విధిగా అవసరం:- మిలిటరీ సేనానులకు భుట్టోగారు "వేబాక్" పాడుతూంటే అతడితో సంప్రదించడం దండుగ:- పోనీ,స్వయంగా తనశాళ్ళమీద నిలబడుతున్నాడనుకున్నా, యిప్పటో అతడితో సంభాషించడం ప్రమాదకరం:- ఎంచేతంటే, అతడివట్ల వ్యతిరేకతపాకిస్తాన్‌లో రోజురోజుకూఅధికమవుతున్నది:- పదవిలో ఉంటాడో, ఊడతాడో తెలియని వ్యక్తితో సంప్రదింపులు దేనికి? అది ఒక అంశం:- ఇంకో అంశం భుట్టో ధోరణలక్షణం:- అతడు మోసగాళ్ళలో మోసగాడు:- ఇవాళ పది కంఠాలతో ఏక నమయంలో మాటాడుతున్నాడు.- శాంతి కావాలంటాడు:- మళ్ళీ యుద్ధానికి తలపడే ఉద్దేశం లేదంటాడు:- ఇతే, కాశ్మీర్‌విషయంలో మాత్రం పాక్ వైఖరి మారబోదంటాడు:- కాశ్మీర్ ప్రజల "స్వయం నిర్ణయం" హక్కును పాకిస్తాన్ పూర్తిగా సమర్థిస్తున్నదంటాడు:- పాక్ యుద్ధ ఖైదీలలో ఎవరినైనాసరే, యుద్ధఖైదీలుగా పరిగణించి, బాంగ్లా ప్రభుత్వానికి అప్పగిస్తే, "తీవ్రపరిణామాలు" తప్పవంటున్నాడు:- భారత ప్రభుత్వం ఓం ప్రథమం పాక్ యుద్ధఖైదీలనందరినీ బేషరతుగా విడుదల చేస్తేగాని, తక్కిన సమస్యలను చర్చించడం అసాధ్యమంటున్నాడు.

ఇంకా సంశయందేనికి? సమరసభావంతో అన్ని సమస్యలనూ చర్చించి, ఒక పరిష్కారానికి రావాలనే ఆలోచన భుట్టోకు ఎంతమాత్రమూలేదు:- అతడు శాంతి వాంఛిస్తున్నాడని భ్రమించడం చాలా ప్రమాదం.

సర్దార్ స్వరణసింగ్‌గారి అకస్మాత్ యాత్ర దేనికోసమో స్పష్టంగా తెలియడం లేదుగాని, అనుమానాలకు తావిస్తున్నది:- స్నేహరాజ్యం రష్యా సలహాలు వినవలసిందే:- సంప్రదించినా పరవాలేదు:- కాని, పాకిస్తాన్‌తో ఏ స్థాయిలోనైనాసరే సంభాషణలు ప్రారంభించడానికి యిది సమయం కాదు:- ఎవరు ఒత్తిడిచేసినా తొందరపాటు తగదు:- ఏ కొంచెం మొహమాటపడినా మొదటికే మోసం వస్తుంది:- మొత్తం వ్యవహారాన్ని విశదీకరిస్తూ కేంద్రం ఒక ప్రకటన చేస్తూ, ప్రజలకు హామీ యివ్వాలి:- భాగ్యఫలం మళ్ళీ యింకొక్కసారి వృధాకావడం ప్రజలు సహించరు.

ఢిల్లీ పోలీసుల కేసు
ప్రతికక్షుల నుండి ప్రధాని పేరు తొలగింపు

హైకోర్టు బెంచి ఆదేశం

న్యూఢిల్లీ మార్చి 31 (పి.టి.ఐ)

ఢిల్లీ పోలీసుశాఖ నుండి తొలగించబడిన బక్షిసారిలాల్ మరో 11 మంది పెట్టుకున్న పిటిషన్ దరఖాస్తులను అంగీకరిస్తూ ఢిల్లీ హైకోర్టు డివిజన్ బెంచి ఒకటి ఈనెల 21వ తేదీన ప్రధానికి వ్యతిరేకంగా ఇచ్చిన ఆదేశాన్ని న్యాయమూర్తులు తాతాచారి, నజార్‌లతో కూడుకొన్న మరో డివిజన్ బెంచి నేడు కొట్టివేసారు

ఢిల్లీ పోలీసుశాఖ నుండి పై 18మందిని తొలగిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వుపై పెట్టుకున్న రిట్ పిటిషన విచారణలో ప్రధాని పేరు లేకుండా తీసివేయవలసినదిగా ఈ న్యాయమూర్తులు ఆదేశించారు

ఆర్.టి.సి సిబ్బంది కరువు భత్యం హెచ్చింపు
ఉద్యోగుల సంఘ నాయకుని ప్రకటన

హైదరాబాద్, మార్చి 31

ఆర్ టి సి సిబ్బందికి కరువుభత్యాన్ని ప్రభుత్వోద్యోగుల కరువుభత్యంతో సమానంగా పెంచడానికి మేనేజ్‌మెంటు అంగీకరించినదనీ, గ్రాచ్యుటి విషయంలో ప్రభుత్వోద్యోగులకు ఇవ్వన్న పద్ధతియే అవలంబించడానికి నమ్మతించినదని ఆర్ టి సి సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై వి రావు తెలియజేసారు.

మేనేజ్‌మెంట్ ప్రతినిధులతో సాగుతున్న చర్చల సరళిని గురించి ఒర్కట్‌పురం డిపో సిబ్బంది సమావేశంలో వివరిస్తూ శ్రీ వై.వి రావు పైవిధంగా చెప్పారు ఈ సమావేశానికి నగర శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ అబ్రహం అధ్యక్షత వహించారు. బర్కట్‌పురా డిపో శాఖ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ కూడా ప్రసంగించారు

కోడ్ నెంబర్ పథకం విశిష్టతపై ఆదాయం వస్తువులు అరికట్టవచ్చు

బొంబాయి, మార్చి 31 (యు ఎస్ ఐ)

ఆదాయం వస్తు చెల్లింపుదారులలో ప్రతి ఒక్కరికీ కోడ్ నెంబర్ కేటాయించడమనే ప్రతిపాదన అమలు జరిగినతర్వాత లావాదేవీలకు సంబంధించిన సమాచారాన్ని కంప్యూటర్ సహాయంతో పరీక్షించడం సాధ్యకాగలదని ఆదాయపన్ను శాఖ అధికారులు భావిస్తున్నారు

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ పి. చవాన్ బడ్జెట్ సమావేశాలలో, వస్తు చెల్లింపుదారులకు కోడ్ నెంబర్ కేటాయించు ప్రతిపాదనను నెల్లడించి, యీ పద్ధతి వస్తువుల ఎగవేతను అరికట్టడానికి తోడ్పడగలదని చెప్పారు

ఈ పథకాన్ని గత ఆగస్టులో ఐదు కేంద్రాలలో ప్రయోగాత్మకపద్ధతిలో ప్రవేశపెట్టారు ఆదాయపన్ను వస్తు చలితే వారు మొత్తందేశంలో సుమారు 86 లక్షల మంది ఉన్నారు. వారందరికీ వేర్వేరుగా కోడ్ నెంబర్‌ను జారీ నెలారులోగా కేటాయించడానికి ఏర్పాటు చేస్తున్నారు ప్రతి కోడ్ నెంబర్‌లో తొమ్మిది అంకెలు ఉంటాయి

కోడ్‌నెంబర్ పథకం సంతృప్తికరంగా పని చేస్తున్నదని ప్రయోగాత్మక పథకం అమలు జరుగుతున్న కేంద్రాలలో ఒకటైన కొచ్చాయి నగర ఒకటవ మండలం ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ శ్రీ ఒ. వి. తురుపిళ్ళ చెప్పారు వస్తు చెల్లింపుదారులు సమర్పించిన వివిధ పత్రాలను లావాదేవీలను వారి వారి పేళ్ళతో జతపరచడంలో ఇన్‌కంటాక్స్ ఆఫీసులో యిబ్బంది తొలగిపోయినదని ఆయన చెప్పారు.

కంప్యూటర్ ప్రయోజనాలు

కోడ్‌నెంబర్ కేటాయించువిధానం అమలులోకి వచ్చి, ఆదిసారులు, బ్యాంకు శాఖలకు సంబంధించిన ముఖ్యమైన లావాదేవీలన్నిటిలో కోడ్‌నెంబర్‌ను ఉదహరించడాలకు శాసనరీత్యా నిర్బంధం చేసిన అనంతరం వస్తువుల ఎగవేతను అరికట్టడానికి తోడ్పడగలదని ఆదాయం వస్తు శాఖ వర్గాలవారు చెప్పారు వస్తు చెల్లింపుదారు దగ్గర మొత్తం మీద ఎక్కువ లావాదేవీలు జరగకపోతే ఇన్నూ, అసమాచారాన్ని కంప్యూటర్ సహాయంతో నిమిషాలలో పరీక్షించడం సాధ్యమౌతుంది

వస్తు చెల్లింపుదారులు సమర్పించిన తమ ఆదాయం వివరాలు పరిశీలనలో కావాలి పరీక్షించడానికి కూడా కంప్యూటర్‌ను ఉపయోగించవచ్చునని అనే ఏర్పాటు వారు చప్పారు

వస్తు చెల్లింపుదారుల పేరు బాగా కేటాయించిన కోడ్ నెంబర్‌తో ఒక ప్రత్యేక ఫైలు వచ్చిరిందాలనికూడా ఆదాయపన్ను శాఖ యోచిస్తున్నది ఇది టెలిఫోన్ డైరక్టరీ సమానాలో ఉంటుంది

కొత్త ప్రతిపాదన ప్రత్యేకత

కోడ్ నెంబర్ కేటాయింపు ప్రతిపాదనను విశదీకరిస్తూ ఇప్పుడు మాదా ఇన్‌కంటాక్స్ ఆఫీసు రికార్డులలో వస్తు చెల్లింపుదారులు ఒక్కొక్కరికీ ఒక్కొక్క నెంబరు ఉన్నదనీ, అయితే వస్తు చెల్లింపుదారుల ఫైళ్ళు ఒక ఇన్‌కం టాక్స్ ఆఫీసు వద్దనుండి మరొక ఆఫీసుకు బదిలీ అయినపుడు ఆ నెంబరు మారుతుంటుందని అదే సరాలవారు తెలిపారు. లేదా అదే ఆఫీసులో కొత్త జాబితాను తయారుచేసినప్పుడు కూడా పాత నెంబరు మారిపోతుంది ఈవిధంగా నెంబరు తరచుగా మారడంవల్ల ఆఫీసుకు వచ్చిన వివిధ పత్రాలను జాబితాలను వారిపైళ్ళలో జతపరచడం కష్టమౌతున్నది

అందువల్ల శాశ్వత ప్రాతిపదికపై కోడ్ నెంబర్ కేటాయించడంద్వారా యీయిబ్బందులు తొలగుతాయి వస్తు చెల్లింపుదారు పేరును ఏ కారణంవలనైనా ఒక ఆఫీసు నుండి మరొక ఆఫీసుకు మార్చినప్పటికీ, కోడ్ నంబర్ మారదు వస్తు చెల్లింపుదారు ఏ ఇన్‌కంటాక్స్ ఆఫీసు అధికార పరిధిలో ఉన్నదీ కోడ్‌నెంబర్ దిగువ సూచించి ఉంటుంది అవసరమైనప్పుడల్లా ఆఫీసు పేరు మారుతుంటుంది.

కోడ్‌నెంబర్ల పథకం

వస్తు చెల్లింపుదారులలో ప్రతి ఒక్కరికీ కోడ్ నెంబర్ కేటాయిస్తారు. ఆనెంబరు 100,000,000 మొదలు 600,000 000 మధ్య ఒక సంఖ్యగా ఉంటుంది సౌలభ్యం కోసం ఆ నంబరును అర్థగీతల ద్వారా మూడు భాగాలు చేస్తారు

రెండవ భాగానికి, మూడవ భాగానికి మధ్య రెండు ఇంగ్లీషు అక్షరాలుకూడా ఉంటాయి.

ఆ విధంగ అక్షరాలలో మొదట అవరం వస్తు చెల్లింపుదారు సోమతును సూచిస్తుంది. 'పి' ఇంగ్లీషు అక్షరాన్ని వ్యక్తులు వాడుతారు సంస్థకు 'ఎఫ్', కంపెనీ అయితే సి, హిందూ అవిభక్త కుటుంబానికి హెచ్ వ్యక్తులతోకూడిన సంఘమైతే 'ఎ' స్థానిని సంస్థలకు 'ఎల్' అక్షరాలు వాడుతారు

కోడ్‌నెంబర్ దిగువన గీతకిందఉండే అక్షరాలు, అంకెలు వస్తు చెల్లింపుదారు ఏ ఇన్‌కంటాక్స్ ఆఫీసు అధికారపరిధిలో ఉన్నది సూచిస్తాయి.

ఆదాయపన్ను చెల్లింపుదారులు ఎక్కువ మంది బొంబాయి, బెంగాల్ మండలాలలో ఉన్నారు ఒక్కొక్క మండలంలో వారి సంఖ్య సుమారు ఐదులక్షలమేర ఉన్నది. తరాత వరుసగా గుజరాత్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, మద్రాసు ఆంధ్ర మండలాలు ఉన్నాయి. ఆంధ్రమండలంలోపన్ను చెల్లింపుదారులసంఖ్య రెండులక్షలు. 42 వేల మందితో ఒరిస్సామండలం చివరిస్థానంలో ఉన్నది.

ఉత్తర ప్రదేశ్ విధాన సభనుండి ప్రతిపక్షాల వాకౌట్

లక్నో, మార్చి 31 (యు.ఎన్ ఐ)

రాజ్యసభ ఎన్నికలో శాసన సభ్యుల మద్దతును సంపాదించడం నిమిత్తం మగువ మధువు, డబ్బును వెదజల్లారని మాధవ ప్రసాద్ త్రిపాఠి (జనసంఘం) నేడు ఉత్తర ప్రదేశ్ విధానసభలో చేసిన ఆరోపణను డిప్యూటీ స్పీకర్ వాసుదేవసింగ్ నిరాకరించడంతో జనసంఘం సోషలిస్టు పార్టీ, కాంతిదళ్ ప్రతిపక్షకాంగ్రెస్‌సభ్యుల వాకౌట్ చేశారు

ఓటును సంపాదించడానికి అభ్యర్థులు హేయమైన పద్ధతులను అనుసరిస్తున్నారని పలుమారులు అడిగి ముఖ్యమంత్రి తలిసినా ఎట్టిదర్యా తీసుకొనలేదని త్రిపాఠి ఫిర్యాదు చేశారు

ఓటర్లపై ఒత్తిడి తేవడానికి ప్రభుత్వ పోలీసును జిల్లాఅధికారులను వినియోగించుకుంటున్నదని ప్రత్యర్థులను లేవనెత్తుకొని వెళ్ళి వారిని కూడా ఉపయోగిస్తున్నదని ఆయన ఆరోపించారు

ఈ అంశం ఎన్నికల కమిషన్ పరిధిలోనిదని విధాననభ పరిధిలోనికి ఇదిరాదని డిప్యూటీ స్పీకర్ త్రిపాఠి ప్రతిపాదనను నిరాకరించారు జనసంఘ సభ్యులు వాకౌట్ చేయగా సోషలిస్టు ప్రతిపక్ష కాంగ్రెస్ సోషలిస్టు భారతీయ క్రాంతిదళ్ సభ్యులు వారిని అనుసరించారు.

ధాన్యం వ్యాపారం

(1వ పేజీ తరువాయి)

నహరించుకున్నారు.

శ్రీ నాగిరెడ్డి తొలుత తమ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ మాట్లాడినప్పుడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవల్లనే రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని విమర్శించారు వినియోగదారులకు ప్రభుత్వం సరసమైన ధరలకు ఆహారధాన్యాలను సరఫరాచేయడంలో విఫలమయినటు కూడా ఆయన విమర్శించారు. నూర్పిళ్ల కాలంలో రైతులకు గిట్టుబాటుధర లభించేటట్టు, న్యాయమైన ధరలకు వినియోగదార్లకు ఆహారధాన్యాలు లభించేటట్టు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ధాన్యం అమ్మకంలోను, కొనుగోలులోను కూడా ప్రభుత్వం బోకు వ్యాపారాన్ని చేపట్టాలని ఆయన కోరారు

మండలాల పద్ధతిని రద్దు చెయ్యాలనీ, ఈ పద్ధతివల్లనే ధరలు పెరుగుతున్నాయనీ శ్రీ నాగిరెడ్డి అన్నారు.

చట్టబద్ధమైన రేషనింగ్

రాష్ట్రంలో ముఖ్యమైన అన్ని పట్టణాలలోనూ చట్టబద్ధమైన రేషనింగ్ అమలు జరుపాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి రెడ్డి రావు కోరారు. రైతులకూ,వినియోగదార్లకు నష్టమయ్యే విధంగా మిల్లర్లను ప్రభుత్వం గారాబంగా చూస్తున్నదని శ్రీ రావు విమర్శించారు ఆహార కార్పొరేషన్ ఖర్చులు భరించశక్యంగానివిగా ఉన్నాయని ఆయన అభిప్రాయం వ్యక్తపరిచారు

ఆహారకార్పొరేషన్‌కు ప్రత్యామ్నాయంగా ఏదైనా సంస్థను ఏర్పాటుచేసి, ఆ సంస్థ పరంగా ఆహార ధాన్యాల వ్యాపారాన్ని క్రమబద్ధం చెయ్యాలని శ్రీ వై వెంకటరావు (స్వ) సూచించారు

ఆహార కార్పొరేషన్‌కు ప్రత్యామ్నాయంగా మరేదో సంస్థ ఉండాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ చీకటి చిరంజీవరావు నాయుడు అన్నారు. రైతుల జీవన ప్రమాణాలను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కృషి చేయలేదని ఆయన విమర్శించారు.

తెలంగాణాలో ఉండే ధాన్యాన్నే ఆ ప్రాంతంలో వంపిణీచేయించాలనీ, దూర ప్రాంతాలనుండి తెప్పించే ధాన్యాన్ని వంపిణీ చేయించడానికి ఖర్చులు ఎక్కువవుతాయనీ తెలంగాణా ప్రజాసమితి సభ్యులు శ్రీమతి జి. ఈశ్వరీబాయి అన్నారు పౌర సరఫరాల శాఖలో అవినీతి పెరిగిపోయిందని ఆమె విమర్శించారు ఈ విషయంలో విజిలెన్స్ సెల్‌కూడా తీసివేశారని ఆమె ఆయన కోరారు.

నల్గొండ ప్రకాశంగారి వలె సరసమైన ధరలకు ఆహారధాన్యాలను సరఫరాచేయడానికి "ఉత్పత్తి దారులు-వినియోగదారుల సహకార సంఘాలను స్థాపించాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బాస్కరరావు సూచించారు.

పెరిగిపోతున్న ధరలను అరుపులోపెట్టవలసిన అవసరాన్ని గురించి కాంగ్రెస్ సభ్యురాలు శ్రీ ఎమ్. కమలమ్మ వివరించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్,రామచంద్రారెడ్డి, ఆహారధాన్యాలజాతీయకరణకు సూత్రప్రాయంగా అంగీకరిస్తున్నామన్నారు. ఈ తీర్మానంలో ఉద్దేశాన్ని తమపార్టీ బలపరుస్తుందన్నారు.

తెలంగాణా ధాన్యాగారమైన నిజామాబాద్‌నుండి 20 వేల టన్నుల ఓయ్యాన్ని మహారాష్ట్రకు ఎగుమతి చేయడానికి ప్రభుత్వం ఎలా అనుమతించిందో అవగాహన కావడంలేదని ఇండిపెండెంట్ సభ్యుడు డాక్టర్ వి. చక్రధరరావు వ్యాఖ్యానించారు

80 వేల టన్నుల ధాన్యాన్ని మహారాష్ట్రకు పంపడంవల్ల నిజామాబాద్ ప్రాంతంలో ప్రజలు ఆకలి బాధకు గురికాకలని వచ్చినదని ఆయన విమర్శించారు

ఆహారకార్పొరేషన్‌పై ఆధారపడకుండ రాష్ట్రంలో కొన్ని గిడ్డంగులను నిర్మించాలని ఆయన సూచించారు.

ప్రభుత్వం, చిన్నరైతులనుండికాకుండా మోతుబరి రైతులనుండి ధాన్యం సేకరించాలని మార్క్సిస్టు సభ్యుడుశ్రీ ఎమ్ ఎం కాంతారావు అన్నారు. ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రాలు మరి కొన్నింటిని స్థాపిస్తే అధికోత్పత్తికి ధరలను అరికట్టడానికి ఉపయోగపడగలవని ఆయన సూచించారు.

మార్కెట్‌లోని మిగులు ధాన్యాలను ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని శ్రీ వి. కృష్ణ (కమ్యూనిస్టు) అన్నారు.

చక్కెరం విషయంలో కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానంవల్ల చెరకురైతులూ, వినియోగదారులు నష్టపడుతున్నారనీ, మిల్లర్లూ, దళారులూమాత్రమే లాభపడుతున్నారనీ ఆయన అన్నారు. సహకార సంఘాలు పనిచేసినతీరు ప్రశంసనీయ ప్రాయంగా తయారైనదని ఆయన విమర్శించారు విపక్ష పక్షాల ప్రజలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ, ఆహారధాన్యాల పంపిణీ సక్రమంగా జరిగేటట్టు చూసే సంఘాలను నియమించాలని ఆయన కోరారు.

పరిచయం

డిప్యూటీస్పీకర్ శ్రీ జగన్నాథరావు

ఇటీవల డిప్యూటీస్పీకర్‌గా ఎన్నికైన శ్రీ జగన్నాథరావు 1928 మే 6వ తేదీ నాడు మెదక్ జిల్లా నిజాంపూర్ గ్రామంలో జన్మించారు ఆయన ఉస్మానియా యూనివర్సిటీనుండి బి ఎ, యల్ యల్. బి పట్టాలుపొందారు రెండేళ్ళు న్యాయవాదిగా పని చేశారు

నిజాం పరిపాలనకాలంలో ఆయన విద్యార్థి ఉద్యమంలో, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు విద్యార్థి సంఘానికు నాయకత్వం వహించారు.

వందేళ్ళ రాజ్యవ్యవస్థ అవలోకిలోగాన 1956 లో నర్సాపూర్ నియోజకవర్గం అవిభక్తంగా ఎన్నికై ఐదేళ్ల ఆ పదవిలో ఉన్నారు. 1967లో జనరల్‌కు ఎన్నికైనారు అనేక కమిటీలలో పనిచేసారు తెలంగాణా ప్రజాసమితిలోచేరి సమితి కార్యదర్శిగా కాంగ్రెస్‌లో చేరారు

కాసూర్ జౌళిమిల్లుల పనివారిల సమ్మె: ఖాదిల్కర్ ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 31 (యు. ఎస్. ఐ)

పార్లమెంటులో తాము విస్తృత చేసినప్పటికి కాన్పూర్ జౌళి మిల్లుల పనివారలు తమ సమ్మెను ఉపసంహరించుకోనకపోవడంపై కేంద్ర కార్మిక మంత్రి ఖాదిల్కర్ విచారాన్ని వ్యక్తంచేశారు. పనివారి సమస్యలలో తాము ఈ వివాదంలో జోక్యం చేసుకోనని సమ్మెను పరిష్కరించే చేయడానికి సమర్థంగా కృషి చేయడం సాధ్యకాదని ఆయన ఒక ప్రకటనలో వివరించారు. రాష్ట్ర కార్మిక మంత్రి జి డి వాజపేయి సమ్మె పరిష్కారానికి చేయగలిగినంతగా కృషి చేస్తున్నారని ఖాదిల్కర్ అన్నారు.

రక్షణనిధికి ఎస్సో నుండి మరి 40వేల విరాళం సమర్పణ

బొంబాయి, మార్చి 31

ఎస్సో కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఆర్, వాస్వాని కేంద్ర పెట్రోలియమ్ శాఖ మంత్రిని కలుసుకుని 40 వేల రూపాయల చెక్కును జాతీయ రక్షణనిధికి విరాళంగా సమర్పించారు.

దీనితో నగర సిబ్బంది విరాళం, దానికి సరిసమానంగా కంపెనీ విరాళం ఉన్నాయి. ఇదివరకు ఎస్సోకంపెనీ శరణార్థుల పునరావాసానికి, సైనికుల సహాయార్థం మొత్తం ఎనిమిదిన్నర లక్షల విరాళం ఇచ్చినది.

పౌరసత్వ సభ్యులు ఇతర పదవులకు రాజీనామా చేయనవసరం లేదు
అసెంబ్లీలో ఉపముఖ్యమంత్రి స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

సర్పంచ్ లేక పంచాయతీసమితి అధ్యక్షునిగా ఉన్న వ్యక్తి విధాననభకు లేక పార్లమెంటుకు ఎన్నికయి కూడా పంచాయతి సంస్థలలోని తమ పదవులలో కొనసాగవచ్చా అనే ప్రశ్నను నేడు విధాననభ చర్చించినది.

ఈ అంశాన్ని ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించగలదని అవసరమైతే అడ్వొకేట్ జనరల్ అభిప్రాయాన్ని తెలుసుకొనగలదని ఉపముఖ్యమంత్రి శ్రీ బి. సుబ్బారెడ్డి సభకు హామీ ఇచ్చారు

అవసరమయ్యే పక్షంలో దీనికి సంబంధించిన శాసనాన్ని ప్రభుత్వం సవరించగలదని ఉపముఖ్యమంత్రి తెలిపారు.

పూర్తి సమాచారాన్ని పొందిన పిమ్మట చేయ విధాన సభ ఈ అంశాన్ని చర్చించవచ్చని స్పీకర్ వి రంగారెడ్డి అన్నారు. న్యాయశాఖవారు ఇన్నాళ్ళుగా ఈ అంశాన్ని ఎందుకు పరిశీలించలేదో స్పీకర్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు దీనిపైతమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడానికి సభ్యులకు పూర్తి అవకాశాన్ని ఇస్తామని ఆయన అన్నారు.

శ్రీ నివాసులురెడ్డి (ఇం) తొలుత యీ అంశాన్ని చర్చకు తెచ్చారు. సర్పంచ్ లేక పంచాయతీసమితి అధ్యక్షులుగా ఉన్నవ్యక్తి శాసనసభ లేక పార్లమెంటుకు ఎన్నికయ్యే పక్షంలో తమ పదవులకు రాజీనామా ఇవ్వవలసిన అవసరం లేదని ఈ నెల 26న రాష్ట్రపతి ఒక ఉత్తర్వును జారీచేసినదని ఆయన చెప్పారు పంచాయతీరాజ్ పంచాయతి సమితి హాయగీతాచారి మాట్లాడుతూ శాసన సభకు లేక పార్లమెంటుకు ఎన్నికయ్యే పక్షంలో సర్పంచ్‌లేక పంచాయతీ సమితి అధ్యక్షులు ఎన్నికలలో తమ పదవులకు రాజీనామా ఇవ్వాలో తెలుపమని పలువురు వ్యక్తులు రాష్ట్రపతిని కోరారని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును అనుసరించి పార్లమెంటు లేక శాసన సభకు ఎన్నికయిన పంచాయతీ సమితి అధ్యక్షులు లేక సర్పంచ్ తమ పదవికి రాజీనామా ఇవ్వవలసిన అవసరం లేదని తెలిపారు.

తమ పదవులకు రాజీనామాలు ఇచ్చిన వారి పరిస్థితి ఏమిటని శ్రీ నివాసులు రెడ్డి అడిగారు

విధాననభకు ఎన్నికయిన సర్పంచులు లేక పంచాయితి సమితి అధ్యక్షులు తమ పదవులకు రాజీనామా ఇచ్చి ఉండేఇప్పుడు చేయగలిగినది ఏమీ ఉండదని వారి రాజీనామాలు ఆమలులోకి వచ్చి ఉంటాయని ఉపముఖ్యమంత్రి స్పష్టంచేశారు

సర్పంచ్ లేక సమితి అధ్యక్షునిగా ఉన్న శాసనసభ్యుడు ఆ పదవులను వదలుకొనాలని చట్టంలో ఎట్టి నిబంధన లేదని శ్రీ బి. సుబ్బారెడ్డి వివరించారు

సి పి కె రావు (ఇం) ఈ అంశంపై అడ్వొకేట్ జనరల్ అభిప్రాయాన్నితెలుసుకొంటే బాగుంటుందని అన్నారు

అవసరమయ్యే పక్షంలో ఆ విధంగానే చేద్దామని స్పీకర్ అన్నారు.

శాసనసభ లేక పార్లమెంటు సభ్యుడు సర్పంచ్ లేక పంచాయతీ సమితి అధ్యక్షునిగా ఎన్నికయితే తమ శాసనసభ్యత్వం లేక పార్లమెంటు సభ్యత్వాన్ని వదలుకొనాలని నిబంధన కలదని సర్పంచ్‌లు లేక పంచాయతీ సమితి అధ్యక్షులు శాసనసభ లేక పార్లమెంటుకు ఎన్నికయితే వారుతమ పదవులను ఎందుకు వదలుకొనరాదని అయ్యవరెడ

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా 25 శాతం కోత

జూన్ వరకు ఇదే పరిస్థితి కొనసాగగలదని మంత్రి జయప్రద ప్రకటన

హైదరాబాద్ మార్చి 31 (పి.టి.ఐ.) ఆలశయాలలోని నీటి మట్టం తగ్గినందు వల్ల నిర్ణయించిన మేరకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జరగడంలేదు అందువల్ల రాష్ట్రములో విద్యుచ్ఛక్తి సరఫరాలో 25 శాతం కోత విధించారు

ఈ పరిస్థితి వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు అంటే వచ్చే జూన్ మాసం వరకు కొనసాగుతుందని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీమతి బి. జయప్రద నిన్న విధాన పరిషత్‌లో చెప్పారు

అయినప్పటికీ అదనపు విద్యుచ్ఛక్తి సరఫరా పొందుట రాష్ట్రంతో మాకేం సంబంధం. పరుత్వంతో మాకు సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆమె చెప్పారు. పొరుగు రాష్ట్రాలుకూడా మన వంటి కష్టపరిస్థితులనే ఎదుర్కొంటున్నట్లు అవి మనరాష్ట్రాన్ని తగినరీతిలో ఆదుకునే స్థితిలోలేవనికూడా ఆమె అభిప్రాయపడ్డారు

పరిశ్రమలు తమస్వంత జనరేటర్లను వాడుకోవలసిరాగా వ్యవసాయదారులకు అవసరమైతే రోజుకు ఎనిమిది గంటలు విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతుంది

సుఖజీవనానికి గడుపుటకు

మీరు నిరుత్సాహముగాను బలహీనముగాను చాలా సంవత్సరాల నుండి బాధపడుతున్నటయితే ఈ రోజే మీరు డా॥ చౌహాన్ జి డి రాజ్ ప్రసిద్ధి పొందిగాంధీగారు నుండి రోగముల్ను బాగుచేయుటలో 48 సం॥ అనుభవమున్నది పురుషుని బలహీనతను మందులద్వారా మరియు అత్యాధునిక పరికరములతో గ్యారంటీగా బాగు చేయబడును దూరపు ప్రాంతాలవారి సౌకర్యార్థం రవివారాన ఆదివారము నాడు కూడా తెరచి యుండును సమయము ఉ॥ 8-00 మి॥ రా॥ 9-00 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్ Estd: 1947
ముకరంజాహిల్స్ మొజంజాహి మార్కెట్ వద్ద.
సీనియర్ బైర్ ఎదుట. హైదరాబాద్ ఫోన్, 52237

(Khan & Sons)

మహిళలకు శుభవార్త
వివాహాలకు, శుభకార్యాలకు
పెద్ద స్టాకులో ఆధునిక చీరెలు ఇప్పుడే వచ్చాయి
కంచి, ధర్మవరం, గద్వాల్, బెంగుళూరు, ఆర్ని, బనారస్
మరియు
ఛిఫాన్, ఛినాన్ ప్రింటెడ్ చీరెలు
మీనా బజార్
చీరెల నిపుణులు
ఆబిడ్‌రోడ్ / తిలక్‌రోడ్ జంక్షన్, హైదరాబాద్
బనారస్ చీరెలపైన 10% తగ్గింపు
ప్రత్యేక ఆఫర్

వివాహతరుణానికి కొత్త నమూనాల్లో వచ్చాయి
మీకు నచ్చినవి ఎన్నుకోండి
అందమైన
బనారస్, ప్యూర్‌సిల్క్, కంచి, ధర్మవరం, నైలెక్స్, గద్వాల చీరెలు
టెరిన్, టెరిపూల్, టెరికాట్, కాటన్,
నూటింగులు మరియు షర్టింగులు
అందమైన రంగులు, కొత్త నమూనాలు రానున్నవి
ఒక పర్యాయం విచ్చేయండి
NAVINKALA
నవీన్ కళా క్లాత్ షోరూమ్
రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ ఫోన్: 77889

(ARTEX)

ఈ రోజు ఉదయం 9-00 గంటలకు ప్రారంభం
పర్‌దేశి
స్టీమ్ లాండ్రి అండ్ ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్
9వ బ్రాంచీ
నల్లకుంట
యూనివర్సిటీ రోడ్ (పీపర్ ఆన్వతి వద్ద) హైదరాబాద్
అభిమానులు 50% తగ్గింపు అవకాశాన్ని వినియోగించండి
టెరిలిన్, టెరికాట్, టెరిపూల్, నైలాన్
3 రోజులు మాత్రమే ఏప్రిల్ 1, 2, 3 తేదీలు
ఫోను: నల్లకుంట బ్రాంచి: 36334
హెడ్డాఫీసు: ఫ్యాక్టరీ: 44946
మెయిన్ ఆఫీసు: 35379
కాచిగెన్సు: 37180
పర్‌దేశి గ్రూపు పోర్సులు, ఏజన్సీలు. ఫ్యాక్టరీ సంస్థకు ఇది మరొక సంస్థగా జ్ఞాపకముంచుకోండి. ఈ సంస్థలు గత 20 సంవత్సరాలుగా సర్వీసు చేస్తున్నవి. హైదరాబాద్ నగరంలో పర్‌దేశి ఒకే ఒక ఆధునిక స్టీమ్‌లాండ్రి అండ్ ఎలక్ట్రిక్ డ్రైక్లీనింగ్ ఫ్యాక్టరీ

(BREEZE)

హుజురాబాద్ కాలేజి వార్షికోత్సవం

హుజురాబాద్, మార్చి 31

స్థానికనగరికులు హుజురాబాద్ జూనియర్ కళాశాల ద్వితీయ వార్షికోత్సవము జరిగినది ముఖ్య అతిథిగా విచ్చేసినట్టి శ్రీ వి. జనార్దన్‌రెడ్డి గారు నలభై మేజిస్ట్రేట్ శ్రీ దినేష్‌చందర్‌పాండ్ అధ్యక్షత వహించారు విద్యార్థి సంఘ నాయకులను అతిథులకు పరిచయంచేసిన అనంతరం విస్సా పాలి శ్రీ ఆర్. ఎ. దేశముఖ్ వందనం గావించారు

అదనంగా రెండుగదుల నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు ఆయన విద్యాశాఖ డైరెక్టరుకు కృతజ్ఞతలు తెలియచేశారు. తాని అత్యావసరమైన మూడు తరగతి గదులు, సైకిల్‌షెడ్ నిర్మించాలని "కాలేజి కమిటీ" పరిత్యాగానికి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థిసంఘ అధ్యక్షుడు మహమ్మద్ ఎ రహమాన్ తన నివేదికలో "కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు హాస్టలు, జూనియర్ కళాశాలను సీనియర్ కాలేజిగా అప్‌గ్రేడ్ చేయాలని" పరిత్యాగానికి విజ్ఞప్తి చేశారు

ప్రధాన అతిథి శ్రీ పరిపాటి జనార్దన్ రెడ్డి పాల్గొనగా "విద్యార్థుల సంఖ్యలో జిల్లాలో ద్వితీయస్థానంలోయుండి ఉత్తీర్ణత సంఖ్యలో పదవస్థానం" ఆకర్షించిన ఈ జూనియర్ కళాశాలకు అవసరమైన అన్ని వసతులను పరిత్యాగం సమకూర్చాలని అన్నారు ప్రైవేటు కళాశాలలన్నింటిలో పరిత్యాగం లేదని విద్యార్థులలో ప్రైవేటు కాలేజీలవట్ల వున్న సిరాదరణను తొలగించాలని అన్నారు

కళాశాల ప్రచురించిన ద్వితీయ సాహిత్య వార్షిక సంచిక "కళానిధి"ని ఆవిష్కరించారు

ప్రకాశ్ శ్రీ కొత్త రాజిరెడ్డి "కళాశాల వ్యవహారములలో రాజకీయాల ప్రవేశము వలననే విద్యార్థులు క్రమశిక్షణ రహితులు అవుతున్నారని అన్నారు

శ్రీ దినేష్‌చందర్‌పాండ్ అధ్యక్షోపన్యాసమును "పతి విద్యార్థి తన విద్యతోబాటు క్రీడా సాహిత్యరంగాలలో ప్రావీణ్యం సంపాదించుకోవాలని అన్నారు మంచి-చెడులను బాగా నిర్ణయించుకొని వారి శక్తి మేరకు పనులు చేసుకొనేసమయం ఇది కాబట్టి అందరు క్రమశిక్షణతో యుండాలని" అన్నారు

తర్వాత విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు

లెక్చరర్ శ్రీ పి. శ్రీనివాసశర్మ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.

సర్వమానవ సమానత బోధించిన విశ్వకవి

వేమన మూడవ శతజయంతి ఉత్సవంలో వక్తల జోహార్లు

విశాఖపట్నం మార్చి 31

కవితం ద్వారా మూఢ విశ్వాసాలను చెండాడి, సర్వమానవ సమానత్వాన్ని బోధించిన విశ్వకవి వేమన మూడవ శతజయంతి ఉత్సవం గత ఆదివారం నాడు ఆక్కడ మునిసిపల్ రేడియంలో శ్రీ వరి పెంకటాప్పలస్వామి అధ్యక్షతన జరిగింది విశాఖ రచయితల సంఘం ఆధ్వర్యాన ఈ ఉత్సవాలు జరిగినవి

శ్రీ తూమాటి దోణప్ప ఈ సభలో పాల్గొని వేమన సమాజ పండితుడనీ, ఆయనకు లోకమే దేవస్థానం ప్రజలే భగవంతులనీ, ఆయనకు రాజుల అశయంగానీ దేవతల ఆదేశంగానీ లేదనీ అన్నారు

అవినీతినీ, అధికారదాహాన్నీ, ఆశ్రిత పక్షపాతాన్నీ వేమన తన కవితాశక్తితో ఎలా ఎదుర్కొనాడని శ్రీ దోణప్ప అన్నారు. వేమన శతజయంతి జరపడానికి పూనుకున్నందుకు విశాఖ రచయితల సంఘాన్ని ఆయన అభినందించారు

శ్రీ కందుకూరి వీరేశలింగం ఎందరో కవుల జీవిత చరిత్రలను పరిశోధించి తెలుగువారికి అందించారు కాని వేమన గురించి ఒక్క మాటయినా వ్రాయలేదని ఇది విచారకరమనీ నలికి అధ్యక్షత వహించిన పురివింటా అప్పలస్వామి అన్నారు

వేమన కవిత్వంలో కనుగుణాటు తత్వం గురించి శ్రీ పమూగ కోదండరామశాస్త్రి, శ్రీ జాతి విశ్వనాథం వివరిస్తూ తిర్యగ్ దృష్టిని వదలిపెట్టి నేడు నెలవడుతున్న కవిత్వాన్ని నిశితంగా విమర్శించారు.

మూఢాచారాలను, కులతత్వాన్ని, మతోన్మాదాన్ని విమర్శిస్తూ వేమన రచించిన పద్యాల సంకలనం జయభేరిని శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య ఆవిష్కరించారు

ఈ సంకలనంలోని పద్యాలను శ్రీ చందాని పసాద్ చదివి వినిపించారు.

వేమన విశ్వంగులతపాలాభిక్షను ముదించాలని విశాఖ రచయితల సంఘం కేంద్ర సాంస్కృతిక శాఖకు విజ్ఞప్తిచేసినట్టు శ్రీ కాటేపల్లి రామారావు తెలియజేశారు.

విశాఖపట్నంలో వేమన పద్యాలను కుమారి శైలజ విశాలాక్షి, విరంచీవి అనంతకుమార్ కలసి గానం చేశారు.

శ్రీ కవిడిపాటి అనంతనారాయణస్వామి సదస్సుకు స్వాగత మిచ్చారు

చివరకు శ్రీ ఎస్ ఎస్ వరకాళరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

నిజామాబాద్‌లో వ్యాసరచన పోటీలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ మార్చి 31

అంబేద్కర్ యూత్ సొసైటీ కార్యవర్గ సమావేశం ఇటీవల జరిగింది అంబేద్కర్ 81వ జన్మదినోత్సవ సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తీర్మానం ఆమోదించారు

"భారత సమాజంలో అంటరానితనం అనే దురాచారం" అనే అంశంపై పోటీలు నిర్వహిస్తారనీ కళాశాలలు జూనియర్ కళాశాలలు ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనాలనీ ఏప్రిల్ 16వ తేదీన బహుమతి ప్రదానం జరుగుతుందనీ సమావేశంలో వివరించారు.

క్లియరింగ్‌హౌస్ మూసివేతపట్ల పరకుల ఆందోళన

కేంద్ర జోక్యానికి అభ్యర్థన

సికిందరాబాద్ మార్చి 31

బ్యాంకు ఉద్యోగుల సమ్మెదృష్ట్యా ఈ నెల 3 నుండి క్లియరింగ్ హౌస్‌ల మూసివేతవల్ల రాష్ట్ర పరకులు, ముఖ్యంగా వర్తకులు పెక్కు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తమవియయంలో వెంటనే కేంద్ర జోక్యానికి తన పలుకుబడి ఉపయోగించవలసిందిగాకోరుతూ ముఖ్యమంత్రి శ్రీవి నరసింహారావుకు విచిర వర్తక సంఘాల పక్షాన నిన్న మెమొరాండం సమర్పించారు.

రాష్ట్ర బట్టల వర్తకసంఘాల సమాఖ్య సికిందరాబాద్ వర్తక సంఘం, సికిందరాబాద్ రసూల్ బట్టల వర్తకసంఘం, హైదరాబాద్ కిరాణా బట్టలవర్తకసంఘం, జంటనగరాల కిరోసిన్ డీలర్లసంఘం, సికిందరాబాద్ ధాన్యవర్తక సంఘం, సికిందరాబాద్ కిరోసిన్ వర్తక సంఘం, సికిందరాబాద్ ఖరన్, స్టీలువర్తక సంఘం, సికిందరాబాద్ యార్న్‌వర్తక సంఘం తరపున ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పించారు.

రాష్ట్రంలో మద్రాసు ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తుల విక్రయం

సహకార మార్కెటింగ్ సమాఖ్యతో ఒప్పందం

(ఆంధ్రభూమి వలేకరి)

హైదరాబాద్ మార్చి 31

మద్రాసు ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి చేసిన ఎరువులను ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగ్ సమాఖ్య తరపున రాష్ట్రంలో విక్రయించడానికి ఉభయసంస్థల మధ్య ఒప్పందంపై నిన్న సంతకాలు జరిగాయి

ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగ్ సమాఖ్య జనరల్ మేనేజర్ శ్రీ మున్నా హుసేన్, మద్రాసు ఎరువుల ఫ్యాక్టరీ మార్కెటింగ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. సి. స్టీన్‌హాప్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

మద్రాసు ఎరువుల ఫ్యాక్టరీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీ టి. జి. రావు విలేకరులతో మాట్లాడుతూ, యూరియా, యితర రకాల ఎరువులు సకాలంలో సరఫరా జరగవని ఆంధ్ర ప్రదేశ్‌లోని రైతులు ఆశించవచ్చునని అన్నారు.

సహకార మార్కెటింగ్ సమాఖ్య 21 జిలాలలోని జిలా సహకార మార్కెటింగ్ సొసైటీలు, తాలూకా, గ్రామస్థాయిలోని మరి 2100 సొసైటీలద్వారా ఎరువుల విక్రయం నిర్వహిస్తుంది

క్రమబద్ధమైన పద్ధతిలో ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల మార్కెటింగ్ కార్యక్రమాన్ని అమలు పరచడంలో రెండు సంస్థలు సహకరించడానికి ఒప్పందంలో అవకాశం కల్పించారు.

65 కోట్ల వ్యయంతో మాదావిపద్ద నిర్మించిన ఎరువుల ఫ్యాక్టరీలో యిటీవల వేసి ఉత్పత్తి ప్రారంభమైనది. ఈ ఫ్యాక్టరీలో కేంద్ర ప్రభుత్వానికి 51 శాతం వాటాలు. అమెరికా ప్రైవేటుకంపెనీకి 49 శాతం వాటాలు ఉన్నాయి ఈ ఫ్యాక్టరీలో 17-17-17; 14-28-14 ఎన్ పి. కె ఎరువులను, యూరియాను ఉత్పత్తి చేస్తున్నారని శ్రీ రావు వివరించారు.

సహకార మార్కెటింగ్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వి జగపతిరావు మద్రాసు ఎరువుల ఫ్యాక్టరీతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని స్వాగతించినూ, రాష్ట్రంలో రైతులకు విశేష ప్రయోజనకరంగా ఉండగలదని అన్నారు

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

31-3.72

తెల్లజొన్నలు	94.00	100.00
పచ	85.00	98.00
పచ్చ	82.00	88.00
పసుపు	180.00	230.00
కందులు	100.00	115.00
ఎర్రకందులుచిన్నవి	100.00	105.00
పెసలు	150.00	160.00
మినుములు	170.00	180.00
శనగలు	105.00	108.00
ఉలవలు	70.00	71.00
నెలము	105.00	140.00
నువ్వులు	70.00	75.00
తెడలు	81.00	82.00
మక్కజొన్నలు	76.00	78.00
మిర్చి	250.00	280.00
చింతపండు	100.00	170.00
ఎలిగడ	50.00	80.00
ఉలిగడ	18.00	24.00
గోధుమలు	95.00	110.00
కుసుమలు	84.00	85.00
నువ్వులు	250.00	265.00
ఇతాలి పలుకులు పెద్దవి		
ఆముదాలు	114.00	115.00
పెద్ద కందిపప్పు	170.00	172.00
చిన్న కందిపప్పు	150.00	165.00
మినప పప్పు	255.00	263.00
పెసర పప్పు	210.00	225.0
శనగ పప్పు	130.00	132.00
సరిశనగ పప్పు	210.00	220.00
దనియాలు	140.00	180.00
ఇతాలికాయ	120.00	136.00
కొత్త పొంటలు	130.00	140.00
పాత పొంటలు	165.00	178.00

గిరిజన ప్రాంతాలలో మెడికల్ ఆఫీసర్ నియామకం పద్ధతి

విశాఖపట్నం జిల్లా పరిషత్తు అధ్యక్షుని విమర్శ

విశాఖపట్నం, మార్చి 31 (యు.ఎన్.ఐ)

ఎం. బి. బి. ఎస్. డాక్టర్ల స్థానే మిశ్రమ వైద్య విధానంలో అర్హతలు కలవారిని గిరిజన ప్రాంతాలలో మెడికల్ ఆఫీసర్లుగా నియమించడంలో ప్రభుత్వవైఖరివట్ల విశాఖపట్నం జిల్లా పరిషత్తు అధ్యక్షుడు రాజాసాగి సీతారామరాజు విచారం వ్యక్తంచేశారు.

గిరిజన ప్రాంతంలోని చింతపల్లిలో జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ సీతారామరాజు తమ ప్రసంగంలో. మెడికల్ ఆఫీసర్ల నియామకంలో కోస్తాజిలాలకు చెందిన పట్టభద్రుల విషయంలో ప్రభుత్వం వివక్షత చూపుతున్నదని విమర్శించారు.

జిల్లా రెవెన్యూ ఆఫీసర్ శ్రీ పి. వి. రావు బుధవారంనాడు పారంభోత్సవం జరిపిన వైద్యశిబిరానికి సుమారు 1200 మంది రోగులువచ్చి వైద్యసలహా పొందారు కంటి జబ్బులకు సంబంధించి 16 మందికి శస్త్రచికిత్సచేశారు నేత్రవ్యాధితో బాధపడుతున్న మరి 22 మందికి ఉచితంగా కళ్ళజోడు సరఫరాచేయడానికి ఏర్పాట్లుచేశారు.

దక్షిణ లావోస్‌లో అమెరికన్ హెలికాప్టర్ కూల్చివేత

సైగాన్, మార్చి 31 (ఎ.పి.)

దక్షిణ లావోస్‌లో అమెరికా దళాలకు చెందిన ఒక హెలికాప్టరు కూలిపోయింది శత్రు సైనికులు నేలపైనుండి కాల్పులు జరపగా హెలికాప్టరు కూలిపోయిందని ప్రకటనలో పేర్కొన్నారు. విమానంలోని ఐదుగురు సిబ్బంది మరణించారు.

పాకిస్తాన్‌కు అమెరికా రుణం

కరాచీ, మార్చి 31 (యు.ఎన్.ఐ)

సింధునదీజలాల వినియోగ ప్రాంతం అభివృద్ధికోసం అమెరికా. పాకిస్తాన్‌కు తక్కువ వడ్డీకి 43కోట్ల 80లక్షల రూపాయల రుణం ఇచ్చింది ఈ రుణాన్ని 40 సంవత్సరాలలో తీర్చవలసి ఉంటుంది.

నకిలీలున్నవి జాగ్రత్త!
తరచు కాపీ చేయబడుచున్నవి
ఇంకా నమ్మశక్యంకాక వున్నవి
గుర్తించిన డీలర్లు ఆమోదిత
డీలర్ల నుండి మాత్రమే కొనండి



స్టాంపువేసి, డీలర్ సంతకం చేసిన గ్యారంటీ కార్డు అడగండి:
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
బెల్జి ఎంటర్‌ప్రైజస్
141, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్-3
ఫోన్: 76516

ఎంపిక వస్త్రాల పైన
30% అంతకు మించి మిగల్చండి
నైలాన్ జార్జెట్ ప్రింటెడ్ చీరెలు : రు: 30/- నుండి
నైలెక్స్ 644 ప్రింటెడ్ చీరెలు : రు: 66/- నుండి
నైలెక్స్ 644 ప్లెయిన్ చీరెలు : రు: 44/- నుండి
టెరిన్ నూటింగులు : అసలు ధర: రు: 56/- తగ్గింపు ధర రు: 34/-
టెరికాట్ షర్టింగ్: ,, ,, రు: 18/- ,, ,, రు: 13/-
మరియు అనేక నమూనాల చేనేత, క్రాసో చిఫన్, టెరివాయిల్ చీరెలు, హెచ్. టి. వాయిల్ ఫుల్‌వాయిల్, జార్జెట్ అందమైన డ్రెస్ వస్త్రాలు, నూటింగులు, షర్టింగులు, అండ్ 707 నమూనాల బ్లౌజ్ మ్యాచింగ్: యివన్నీ అతి తక్కువ ధరకు లభిస్తాయి.
విచ్చేసి, సంతృప్తిచెంది కొనండి
ఓరియంటల్ సిల్క్ మిల్స్
ఫ్యాషన్ సెంటర్
బషీర్‌బాగ్, గాంధీమెడికల్ కాలేజి ఎదుట, హైదరాబాద్—ఫోన్ : 34828

టానిక్ ఏదైనా ఆకలిని మాత్రమే పెంచగలిగితే అది సరిగా పనిచేయక మాత్రమే చేసినట్టు అవుతుంది
ఇన్‌క్రిమిన్ ఇవ్వండి...
అది అధిక ఆహారమును
అధిక పెరుగుదలగా మారుస్తుంది.

ఇన్‌క్రిమిన్ దళాలలో చేరండి...
పెరుగుదల విచ్చు ఆకలి పొందండి!
ఇన్‌క్రిమిన్ టానిక్ ఆకలిని పెంచటయే గాక, అది తిన్న ఆధిక ఆహారమును అధిక పెరుగుదలగా మారుస్తుంది. ఎందువలనంటే, మీ పిల్లలు తుంటరి ప్రోటీనులను ఎక్కువ ప్రయోజనకరముగా చేయగల ముఖ్యమైన అమినో ఏసిడ్ తో అది కూడి యున్నది
◀పెద్ద పిల్లలకు (బరువు తో కూడిన) ఇన్‌క్రిమిన్ సిరప్—175 మి. లీ. 57 మి. లీ. ఇన్‌క్రిమిన్ డ్రాప్స్ చిన్నపిల్లలకు 10 మి. లీ.
ఇన్‌క్రిమిన్*
టానిక్ అన్ని మందుల షాపులలో లభించుచున్నది.
అమెరికన్ సమ్మిట్ కంపెనీవారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

చెమటోడ్చి పనిచేసినా పూటగడవని బ్రతుకు

నగరంలో రిక్షావాలాల జీవన పరిస్థితులపై ఉస్మానియా విద్యార్థుల సర్వే

న్యూఢిల్లీ, మార్చి 31

ఉదరపోషణకోసం ఎన్నో వృత్తులు అవలంబిస్తారు కాని రిక్షా తొక్కడంలో ఉన్నంత అధికశ్రమ అల్పాదాయం మరే వృత్తికి లేదని ఇటీవల హైదరాబాద్‌లో రిక్షావాలాల జీవన పరిస్థితులను గురించి జరిపిన సర్వేలో రుజువయినది

శాస్త్ర సాంకేతిక రంగాలలో అద్భుతమైన ప్రగతి సాధించినట్లు ఎంతగొప్పలు చెప్పుకున్నా పెక్కు ఆసియా దేశాలలో మనిషి ఇప్పటికీ బరువుమోసే జంతువుస్థితి నుండి అయిన వదలలేదు

తొలగా ప్రయాణం చేయాల్సి వచ్చినప్పుడు చైనా, భారత దేశాల పౌరులు "కమ్యూనిజం గరీబీహటావో" ఈ మాట అన్నిటి నినాదాలుగానే ఉండనిచ్చి చివరకు రిక్షా వయణాన్నే ఎన్నుకుంటారు

రిక్షాలో ప్రయాణం చేయడం ఎంత ఇబ్బందికరంగా ఉన్నా మన ఎడ్లబాలునగరాంతో నందుగొందులు ఎక్కడహూనిపినా ఈ వాహనమే ఎక్కువ వాడుకలో ఉంది

హైదరాబాదులో రిక్షావాలాల జీవితం గురించి ఉస్మానియా యూనివర్సిటీ అర్థశాస్త్ర విద్యార్థులు జరిపిన సర్వేఫలితంగా లభించిన సమాచారం పరిశీలించి రోజుకు పదిగంటలకు తక్కువగాకుండా చమటోడ్చి శ్రమిస్తే నగటున రోజుకు ఐదురూపాయలు లభిస్తాయి దీనిలో ఒకటిన్నరనుండి రెండు స్థర రూపాయలవరకు రక్షా వరిస్థితినిబట్టి యజమానికి అద్దె చెల్లించుకుంటారు.

ఈ యజమానులలో కొందరికి ఒకటి రెండు రిక్షాలుమాత్రమే ఉండే దాలా మందికి ఒక్కొక్కరికి నలభై యాభై రిక్షాలవరకు ఉంటాయి

ఎంతకష్టపడినా కనీస అర్థలయినా సెళ్ళని ఈవృత్తినే ఇంత మంది ఎందుకు అవలంబిస్తున్నారు? "ఆకలితో దహించే తన కడుపు తనభార్యకిడల కడుపునింపడానికి" అని ఈ నివేదికలో పేర్కొనారు.

ఇక ఈ రిక్షావాలాలు నివసించే ఇళ్ళు ఎలా ఉంటాయి? మొదిగోడల రాటున మట్టి గోడలపై ఏదో ఒక కప్పు వేసి కొని, లేదా ఒంటిగదులలో నెలకు ఐదు రూపాయల నుండి పదిరూపాయల వరకు కిరాయి ఇచ్చి జీవితం గడుపుతారు

కాని వీటిలో చాలా మందికి రిక్షాలే నివాస గృహాలు ఫుట్‌పాత్‌పై ఒక మూలలోనో ఏ చెట్టు కిందనో సంతెన సంబాలకు వక్కనో నిలిపి రిక్షాలోనే అవాలుగు పడియలు నిశమిస్తారు ఎండ వరగాయితే పరవాలేదు రిక్షా పై కప్పు కాపాడుతుంది కాని వర్షం నుండి చలి నుండి కాపాడలేదు

తొన్నన్నముతొన్నరోజె. ఎప్పుడయినా పని అన్నము అదిమాత్రం దొడ్డు బియ్యపు అన్నము తింటారు నంజుకోవడానికి ఏమీ లేదు గొడ్డుకారం, ఎప్పుడయినా కొంత చట్నీ కొద్దిగా వస్తు ఇదే ఈ శ్రామికుని ఆహారం మాంసమనేది గగన పుష్పంతో సమానం

కట్టుకునే బట్టలు ఎలా ఉంటాయి? ఒంటి నిండా ఉండదు ఒక చినిగిన కొక్కా ఒక చినిగిన నిక్కరు లేక చినిగిన పైజామా లేదా లుంగీలాంటి దోవతితుండు కనపడరాదనుకున్న భాగాన్ని దాచుకోవడానికి మాత్రమే సరిపోగల ఈ దుస్తులు ఫుట్‌పాత్‌లపై రోడ్డు ప్రక్కన పాతబట్టలు కుట్టే అమ్మేవారి దగ్గర కరీదు చేసినవి

